అపోలో హాస్పిటల్‌లో వాస్కులర్ సర్జరీ

సీనియర్ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్ డాక్టర్ వి.బాలాజీ

విశాలాంధ్ర - తిరుపతి : అపోలో హాస్పిటల్‌లో వాస్కులర్ సర్జరీలు విజయవంతంగా నిర్వహి స్తున్నట్లు సీనియర్ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్ డాక్టర్ వి.బాలాజీ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్కులర్ సర్జరీ అనేది రక్తనాళాల వ్యాధులతో వ్యవహరించే ఔషధం యొక్క ఒక విభాగం. రక్తనాళాలు శరీరమంతా ఉంటాయని, అవి రెండు రకాలు అన్నారు. ధమని మంచి (ఆక్సిజనేటెడ్) రక్తాన్ని మరియు సిరలు చెడు (డీఆక్సిజనేటెడ్) రక్తాన్ని తీసుకు వెళతాయి. వాస్కులర్ సర్జన్ అనేది మెదడు లోపల మరియు గుండెలో తప్ప శరీరమంతా రక్తనాళాల వ్యాధులకు చికిత్స చేసే నిపుణుడుగా అభివర్ణించారు. ధమని యొక్క సాధారణ వ్యాధులు పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ అని పిలువబడే బ్లాక్స్ మరియు అనూరిజమ్స్ అని పిలువబడే ఉబ్బరం. థీసిస్ సమస్యల అభివృద్ధికి ప్రమాద కారకం ప్రధానంగా వయస్సు, ధూమపానం, అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్. సిర యొక్క వ్యాధులు సిర బలహీనపడటం వలన సంభవించే అనారోగ్య సిరలు కావచ్చు లేదా సిరల లోపల గడ్డకట్టడం అభివృద్ధి చెందే డీప్ వెయిన్ థ్రాంబోసిస్ కావచ్చునన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో అభివృద్ధి వాస్కులర్ వ్యాధుల చికిత్సలో బాగా సహాయపడింది. వాస్కులర్ వ్యాధులతో బాధపడుతున్న చాలా మంది రోగులు ఇప్పుడు ఎండో వాస్కులర్ ట్రీట్మెంట్ అని పిలువబడే కనిష్ట ఇన్వాసివ్ విధానాల ద్వారా చికిత్స పొందుతున్నారు. ఈ చికిత్స యొక్క ఆగమనంతో రోగులు ఇప్పుడు అనస్థీషియాను నివారించవచ్చు మరియు చాలా త్వరగా సాధారణ జీవితానికి తిరిగి రావచ్చునని తెలిపారు. ధమనుల వ్యాధులకు సాధారణంగా నిర్వహించబడే ఎండోవాస్కులర్ ప్రక్రియలు యాంజి యోప్లాస్టీ మరియు స్టెంటింగ్, ఇక్కడ బెలూన్ను పిన్ హోల్ ద్వారా వ్యాధిగ్రస్తులైన ధమనిలోకి చొప్పించి విస్తరించబడుతుంది మరియు అవసరమైతే స్టెంట్ (మెటల్ ట్యూబ్) ఉంచబడు తుందన్నారు. సిరల వైపు దాదాపు రోగులందరు ఇప్పుడు పిన్ హోల్ సర్జరీ (ఎండో వీనస్) ద్వారా మాత్రమే చికిత్స పొందుతున్నారని చెప్పారు. స్త్రీలలో ఎక్కువగా కనిపించే సుమారు 30 శాతం జనాభాను ప్రభావితం చేసే చాలా సాధారణ సమస్య అయిన అనారోగ్య సిరలు ఇప్పుడు ఎండో వీనస్ రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ లేదా ఎండో వీనస్ గ్లూ టెక్నాలజీ ద్వారా సులభంగా చికిత్స చేయవచ్చునన్నారు. ఈ రెండూ కొన్ని గంటలపాటు ఆసుపత్రిలో ఉండడంతో పూర్తి కాగలవని, ఒకటి లేదా రెండు రోజులలో తిరిగి సాధారణంగా పని చేసుకోవచ్చునన్నారు. సాంకేతికత వేగంగా విస్తరిస్తున్నందున రోగులలో ఆదరణ కూడా పెరుగుతోందని, అందువల్ల రోగులకు మరింత తేలికైనదని తెలిపారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సిడి) ప్రమాద కారకాల పెరుగుదల కారణంగా వాస్కులర్ వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. ఈ రోగులందరూ ముందస్తు రోగ నిర్ధారణ కోసం నిపుణుడిని సంప్రదించాలని చెప్పారు. తాజా పురోగతి నుండి ప్రయోజనం పొందేందుకు తదనుగుణంగా చికిత్స చేయవచ్చునని, ముందస్తు రోగ నిర్ధారణ మరియు చికిత్స కోసం వ్యాధి నమూనా గురించి అవగాహన కల్పించడం వైద్య సోదరుల కర్తవ్యమన్నారు.

సాయి నగర్‌లో చెంగాలమ్మకు అంబళ్లు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని సాయి నగర్ గాండ్ల వీధి చిన్న సత్రం ప్రాంతాలలో ఆదివారం మహిళలు అమ్మసాయి నగర్ లో చెంగాలమ్మకు అంబళ్లు శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని సాయి నగర్ గాండ్ల వీధి చిన్న సత్రం ప్రాంతాలలో ఆదివారం మహిళలు అమ్మవారికి అంబలి పోశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలకు స్వాగతం పలికారు. గత ఐదు సంవత్సరాల్లో ముందు ఈ చెంగాలమ్మ బ్రహ్మోత్సవాలను దేవస్థాన వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఈ బ్రహ్మోత్సవాలను కానీ విని ఎరగని రీతిలో నిర్వహించాలని ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి మరియు పాలక మండల సభ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని అల్లు ప్రాంతాలలో అంబళ్లు పోయాలని తెలియజేశారు. ఇందులో భాగంగా ఈ ఆదివారం పట్టణం లోని పలు ప్రాంతాలలో మహిళలు చెంగాలమ్మకు అంబలిపోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ వాసులు నీలిమ, హరిత, మునీలా ,సాయి వర్ష, శాంతి, వినోద్ కుమార్, సుందరి, లక్ష్మి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ నాయుడు, మల్లీ, తదితరులు పాల్గొన్నారు. శాఖ ఇది వారికి అంబలి పోశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలకు స్వాగతం పలికారు. గత ఐదు సంవత్సరాల్లో ముందు ఈ చెంగాలమ్మ బ్రహ్మోత్సవాలను దేవస్థాన వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఈ బ్రహ్మోత్సవాలను కానీ విని ఎరగని రీతిలో నిర్వహించాలని ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి మరియు పాలక మండల సభ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని అల్లు ప్రాంతాలలో అంబళ్లు పోయాలని తెలియజేశారు. ఇందులో భాగంగా ఈ ఆదివారం పట్టణం లోని పలు ప్రాంతాలలో మహిళలు చెంగాలమ్మకు అంబలిపోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ వాసులు నీలిమ, హరిత, మునీలా ,సాయి వర్ష, శాంతి, వినోద్ కుమార్, సుందరి, లక్ష్మి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ నాయుడు, మల్లీ, తదితరులు పాల్గొన్నారు.

నెల బల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనా కార్యక్రమం

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని నెల బల్లి హైస్కూల్ నందు ఆదివారం 2004 బి2005 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం(హార్దిక సమావేశం) జరిగినది. అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు పి శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు, ఆయనకు శాలువాకప్పి ,పూలమాలవేసి ఘనంగా సన్మానించి తమ పాత స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుచూ మాకు చదువు చెప్పిన గురువులను కలసి సన్మానించుకోవడం మా అదృష్టమని, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మేమందరం ఇక్కడ కలవడం చాలా ఆనందంగా ఉందని, అప్పటి విద్యా సంవత్సరంలో 40 మంది బాలురు 20 మంది బాలికలు ఉన్నారని ప్రస్తుతం 30 మంది బాలురు 10మంది బాలికలు కలిసి కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అప్పుడు మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పలు ప్రాంతాల్లో ఉన్నందువలన వాళ్ళు సమాచారం అందనం దువలన చాలామంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను కలవలేకపోయామని, తదుపరి మేము కలవబోయే సమయానికి అందరితో కలిసేలా ప్రయత్నం చేస్తామని వారు తెలియజేశారు.

ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదగా గ్రౌండ్ ప్రారంభం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సులూరుపేట లో వెలసి ఉన్న ఆంధ్ర తమిళ భక్తుల ఆరాధ దైవం మహిమల గల తల్లి శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల ఉత్సవ మైదానాన్ని ఆదివారం ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ గతంలో శ్రీ చెంగాలమ్మ బ్రహ్మోత్సవాలకు ఆలయం ఎదురుగా ఉన్న కొద్దిపాటి స్థలంలో నిర్వహిస్తూ ఉండేవారని అది కాస్త లేకపోవడంతో ఆలయ పాలకమండలి చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో దాతల సాయంతో సుమారు 50 కోట్ల రూపాయలు పైగా విలువచేసే 25 ఎకరాల స్థలాన్ని దాతలు ఆలయానికి ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం జూన్ 8 నుండి 14 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఉత్సవాలను ఈ మైదానంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం ఆలయంలోపల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి , పట్టణ వైసిపి అధ్యక్షులు కళ్ళత్తూరు శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ గుప్త, మున్సిపల్ కౌన్సిలర్ మీజూరు రామకృష్ణారెడ్డి, వైసీపీ నేతలు జెట్టి వేణు యాదవ్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా.. చంద్రగిరి ఐపీఎల్ టోర్నీ..!

-గ్రామీణ యువత క్రీడా నైపుణ్యతకు చక్కటి అవకాశం
-క్రికెట్ ఆడిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
-క్రీడాకారులను పరిచయం చేసిన మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తలపెట్టిన చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో కోలాహలంగా యువత రెచ్చిపోయారు.ఆదివారం జరిగిన క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల్లో అత్యధిక శాతం మంది పరుగుల ప్రవాహం సృష్టించగా మరి కొంత మంది వికెట్లు పతనంలో తమ ప్రతిభను చాటుకున్నారు. బరిలో దిగిన ప్రతి ఒక్క క్రీడాకారుడు విజయం కోసం ప్రయత్నిస్తూ స్కోర్ పెంచుకునేందుకు శ్రమించారు. క్రికెట్ టోర్నమెంట్ లో క్రీడాకారులు మధ్య ఏలాంటి విభేదాలు రాకుండా క్రికెట్ పై పూర్తి స్థాయి శిక్షణ పొందిన 80 మంది అంపైర్లతో పర్యవేక్షణ చేయిస్తున్నారు.టోర్నమెంట్ లో అంపైర్లదే తుది నిర్ణయం కావడంతో ఆటలో ఎక్కడా క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.గత వారం రోజులుగా జరుగుతున్న చంద్రగిరి ఐపీఎల్ వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు హాజరయ్యారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డిలు వారికి స్వాగతం పలికి క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ లను ఓపెన్ టాప్ వాహనం ద్వారా చూపించారు. క్రికెట్ ఆడిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి... తుమ్మలగుంట వేదికగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ను చూడగానే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన చిన్నతనంలో క్రికెట్ ఆడిన రోజులు గుర్తు చేసుకున్నారు. టోర్నమెంట్ నిర్వహణ తీరు అద్భుతంగా ఉందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అభినందించారు. అనంతరం బ్యాట్ చేతబట్టుకున్న వేమిరెడ్డికి ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బౌలింగ్ చేయడంతో బంతులను బౌండరీలు దాటించారు. ఆ తర్వాత గ్రామీణ క్రికెట్ క్రీడాకారులతో కలిసి కొంత సమయం బ్యాటింగ్ చేశారు.అనంతరం పాకాల మండలం నుంచి దేశిరెడ్డిగారిపల్లి, పదిపుట్ల బైలు గ్రామాల మధ్యన జరుగుతున్న క్రికెట్ పోటీలను కొంత సమయం అక్కడే కూర్చుని ఆసక్తిగా తిలకించారు. మంచి వాతావరణంలో క్రికెట్ పోటీలు... చుట్టూ పచ్చటి పొలాలు, మేఘావృతమైన ఆకాశం, ఎంతో ఆహ్లాదక రమైన వాతావరణంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల యువత విధేయతను చూపించాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అక్కడి క్రీడాకారులకు సూచించారు.అనంతరం గ్రౌండ్ నంబర్ 9లో జరిగే మ్యాచ్ ను తిలకిస్తూ అక్కడి క్రీడాకారులను ఆప్యాయంగా పలుకరించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు పూర్తి స్థాయిలో స్వేచ్ఛగా ఆటను ఆడుతున్నట్లు ఆయనకు వివరించారు.చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కు కేటాయించిన 13 గ్రౌండ్లలోయదావిధిగా 52 మ్యాచ్ లను నిర్వహిం చారు.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా నాలుగు మ్యాచ్ లను నిర్వహించారు. ఒక్కో గ్రౌండ్ నుంచి నాలుగు మ్యాచ్ ల చొప్పున 13 గ్రౌండ్లలో 52మ్యాచ్ లను విజయవంతంగా ముగించారు.క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గెలిచిన వారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ ఆల్ రౌండర్ లకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్నప్రతి ఒక్క క్రీడాకారున్ని ప్రోత్సాహించేలా పార్టిసిపేట్ మెడల్, ధృవీకరణ పత్రంలను అందించారు.

పోలీసుల బాధలు పట్టని ప్రభుత్వం

స్టేషనరీ నిధులు విడుదల చేయని సర్కార్ - ట్రావెల్ అలవెన్సులకు దిక్కులేదు. డీజల్ కోటాలోను కోతలే

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చినబాబు ధ్వజం

విశాలాంధ్ర - పుత్తూరు: పోలీసుల బాధలు, వెతలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చినబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషనరీ కొనుగోలుకు ఒక్కో పోలీస్ స్టేషన్ కు రూ.15 వేలు నుంచి రూ. 40 వేల వరకు మూడు మాసాలకు ఒకసారి నిధులు కేటాయించడం సాధారణమని చెప్పారు. అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్టేషనరీకి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో ప్రతి పోలీస్ స్టేషన్ కు ప్రింటర్, స్కానర్, కంప్యూటర్లు, జెరాక్స్ మిషన్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాలుగేళ్లుగా స్టేషనరీకి బడ్జెట్ కేటాయించక పోవడంతో అవన్నీ మూలనపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రావెల్ అలవెన్సులకు కూడా దిక్కు లేకుండా పోయిందని, ఈ చేతగాని ప్రభుత్వం కారణంగా పోలీసు సిబ్బంది అప్పులపాలవుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు హయాంలో ఒక్కో పోలీస్ స్టేషన్ కి ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా 110 అత్యాధునిక పోలీస్ స్టేషన్లను నిర్మిస్తే, ఈ ప్రభుత్వం నాలుగేళ్లలో ఒక్కటైనా నిర్మించిందా అని నిలదీశారు. దిశ వాహనాలు తప్ప నూతనంగా ఒక్క కొత్త పోలీసు వాహనం కూడా కొనుగోలు చేయని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. కనీసం పాత వాహనాలకు మరమ్మతులకు అవసరమైన నిధులు కూడా కేటాయించకపోవడం దురదృష్టమన్నారు. రక్షక్,హైవే, పెట్రోలింగ్ వాహనాలకు కేటాయించే డీజిల్ కోటాలనూ కోత విధించడాన్ని ఆయన తప్పు పట్టారు. గతంలో నెలకు 200 లీటర్లు డీజల్ ఇస్తుండగా ఇప్పుడు 120 లీటర్లకు తగ్గించారని ,అలాగే పట్టణాల్లో పెట్రోలింగ్ చేసే ద్విచక్ర వాహనాలకు నెలకు 45 లీటర్లు కోటాఉండగా దాన్ని 30 లీటర్లకు మండల స్థాయి స్టేషన్లలో నెలకు 20 లీటర్లకు తగ్గించడం వల్ల పగలు, రాత్రి పూర్తి స్థాయిలో పెట్రోలింగ్ చేయలేకపోవడం నేరాలు పెరిగిపోతున్నాయి తెలిపారు.పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమేనని తేల్చి చెప్పారు. ఈ పరిణామం సమాజంలో పోలీసింగ్ పై తీవ్ర ప్రభావం చూపుతోందని స్పష్టం చేశారు. సమాజ శ్రేయస్సు కోరే ఏ ప్రభుత్వమైనా ఇలాంటి దిక్కుమాలిన చర్యలు తీసుకోదని ఆయన మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో పనిచేసే పోలీసులకు సరెండర్ లీవ్ శాలరీ మూడు విడతలు ఉండగా టీడీపీ ఆధ్వర్యంలో పలుమార్లు ఒత్తిడి చేయడం కారణంగానే మూడు విడతలకు సంబంధించిన నిధులను విడుదల చేసిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మనసు మార్చుకుని పోలీసింగ్ పటిష్టతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన హితబోధ చేశారు.

మే 24న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి: నారాయణవనం శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 24న ఉదయం 6-30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు.మే 31 నుండి జూన్ 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఆదివారం ఆగమోక్తంగా ప్రారంభమయ్యాయి.మే 25వ తేదీన మహాసంప్రోక్షణతో ముగియను న్నాయి. ఆలయంలో ఏర్పాటు చేసిన యాగశాలలో 37 మంది రుత్వికులు 19 హోమగుండాలలో హోమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు యాగశాలలో హోమగుండాన్ని వెలిగించి పుణ్యాహవచనం, విష్వక్సేనారాధన, పంచగవ్యారాధన, వాస్తుహోమం, రక్షాబంధనం, కలశస్థాపన, వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.కళాకర్షణ :రాత్రి 8 నుండి 10 గంటల వరకు కళాకర్షణలో భాగంగా గర్భాలయంలోని దేవతామూర్తుల శక్తిని కుంభం(కలశం)లోకి ఆవాహన చేస్తారు. ఈ కుంభాలతో పాటు ఉత్సవమూర్తులను యాగశాలలోకి వేంచేపు చేస్తారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు, డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో రవి కుమార్, సూపరింటెండెంట్లు నారాయణ,మోహన్‌రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు ధనంజయులు, రాధా కృష్ణ, అర్చక బృందం పాల్గొన్నారు.

రంపచోడవరంలో శాస్త్రోక్తంగా విగ్రహస్థాపన

- మే 22న మహాసంప్రోక్షణ, శ్రీవారి కల్యాణోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ విగ్రహస్థాపన ఆదివారం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బింబశుద్ధి కోసంశ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీ గోదాదేవి, శ్రీ గరుడాళ్వార్, ద్వారపాలకుల విగ్రహాలను మంత్రపూరితమైన పవిత్ర జలంతో అభిషేకం చేశారు. అంతకుముందు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, రత్నన్యాసం, ధాతున్యాసం, ఆలయానికి, రాజగోపురానికి విమానకలశస్థాపన, విగ్రహస్థాపన చేపట్టారు. సాయంత్రం 4 గంటలకు మహా శాంతి, పూర్ణాహుతి, చతుర్దశ కలశస్నపనం, నవకలశస్నపనం, మహాశాంతి తిరుమంజనం నిర్వహించారు రాత్రి 8 గంటలకు యాగశాల వైదిక కార్యక్రమాలు, రక్షాబంధనం, శయనాధివాసం, విశేష హోమాలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాలదీక్షితులు, ఎస్ ఈ సత్యనారా యణ, విజివో మనోహర్, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, వెంకటయ్య, శివప్రసాద్, డెప్యూటీ ఈఈలు శ్రీఆనంద రామ్, నాగభూషణం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.మే 22న మహాసంప్రోక్షణ, శ్రీవారి కల్యాణోత్సవమే 22న ఉదయం 5 గంటల నుండి 8.15 గంటల వరకు సుప్రభాతం , యాగశాల కైంకర్యాలు. ఉదయం 8-15గంటల నుండి 8.45 గంటల వరకు మహా పూర్ణాహుతి.ఉదయం 8-45 గంటల నుండి 9గంటల వరకు యాత్రదానం, కుంభ ప్రదక్షణ ఉదయం 9 నుంచి 9.30 గంటల వరకు మిథున లగ్నంలో కళా వాహన , అక్షతారోహణ, బ్రహ్మఘోష , మహా సంప్రోక్షణ.ఉదయం 10 గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం. ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం.సాయంత్రం 5 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం. తిరువీధి ఉత్సవం , ధ్వజావరోహణం.

ఘనంగా అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం కొవ్వొత్తులతో ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణం సంత మైదానం, యస్. సి. కాలని యందు స్టేప్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ప్రమీలమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ జబ్బులచే మరణించిన వారికి దీపాలు వెలిగించి, వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థంచారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యం తో పాటు మానసిక స్థైర్యం కలగాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం మే నెల మూడవ ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం ప్రజలతో పాటు మౌనంగా రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ కౌన్సిలర్ భారతి, సంస్థ సిబ్బంది రమేష్, గాయత్రి, సురేష్, దేవేంద్ర, ప్రజలు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయండి

- రంపచోడవరంలో శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణ ఏర్పాట్లను పరిశీలించిన జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర - తిరుపతి: రంపచోడవరంలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జేఈవో శ్రీ వీరబ్రహ్మం అధికారులకు సూచించారు.ఆదివారం ఆయన అధికారులతో కలిసి సోమవారం జరగనున్న మహా సంప్రోక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ , భక్తులందరికీ దర్శనం చేసుకోవడానికి వీలుగా క్యూలైన్లను. ఏర్పాటు చేయాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా. భక్తులకు మజ్జిగ, తాగు నీరు, ప్రసాదాలు విరివిగా అందించడంతోపాటు ఎక్కువ సంఖ్యలో షెల్టర్లు ఏర్పాటు చేయాలని జేఈవో చెప్పారు. ఆలయాన్ని విద్యుత్తు, పుష్పాలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. వాహనాల, రద్దీ క్రమబద్దీకరణ కోసం స్థానిక పోలీసుల సహకారంతో తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అతిథులు భక్తులను ఉద్దేశించి మాట్లాడేందుకు అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు.టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, పిఆర్ఓ డాక్టర్ రవి, డెప్యూటీ ఈవో వెంకటయ్య, విజిఓ మనోహర్, ఈ ఈ సుధాకర్, డెప్యూటీ ఈ ఈ ఆనంద రామ్ తదితరులు పాల్గొన్నారు.

మహోన్నతుడు రాజీవ్ గాంధీ

గూడూరులో ఘనంగా మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత్ రత్న రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి, సర్వేపల్లి నియోజకవర్గాల ఇన్ చార్జ్ లు పంటా శ్రీనివాసులరెడ్డి, పూల చంద్రశేకర్ మాట్లాడుతూ దేశంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన మహోన్నతుడు భారతరత్న రాజీవ్ గాంధీ అన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. చిల్లకూరు, గూడూరు మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ లు వేమయ్య, నాగభూషణం, నాయకులు భాస్కర్ రెడ్డి, ముమ్మడి సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని డివిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో ఆదివారం సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సిఆర్. రెడ్డి ఆసరా కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ధనంజయ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సిఆర్. రెడ్డి పేరుతో వారి కుటుంబ సభ్యుల సహకారంతో ప్రతి నెల 3వ ఆదివారం ఎంపిక చేసిన పేదవారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేన్నామని తెలిపారు. డాక్టర్ సిఆర్. రెడ్డి విద్య, వైద్య రంగాల్లో అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివి. కృష్ణారెడ్డి, ప్రజేంద్ర రెడ్డి, కృష్ణారెడ్డి, కిషోర్ రెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దుర్యోధన వధ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని గరగలపల్లి వెంకటా పురం 18 గ్రామాలకు చెందిన శ్రీ ధర్మరాజుల ద్రౌపతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం నాడు యుద్ధంలో చివరి రోజైనా దుర్యోధన వధ ఘట్టాన్ని కళాకారులు దుర్యోధన పాత్రలో దొరసామి భీముని పాత్రలో సత్య ఒకరితో ఒకరు తలపడుతూ పద్యాలు పాడుతూ జరిగిన సన్నివేశ ఘట్టాన్ని ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి అదేవిధంగా ఈ సన్నివేశాన్ని హరికథ రూపంలో భాగవతారిని మంజుల వచ్చిన భక్తులకు ఎంతగానో చక్కగా వివరించారు తరువాత వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం అగ్ని గుండం ఏర్పాటు చేసి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిప్పు కనికలు తొక్కారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాణ్యతతో ఐఎస్ఐ గల వస్తువులు వాడండి

రాష్ట్ర స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్ వర్మ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : నాణ్యతో పాటు ఐఎస్ఐ మార్కు వస్తువులను ప్రజలు వాడుకోవాలని రాష్ట్ర స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణ వీరు వర్మ కోరారు. గంగాధర నెల్లూరు మండలం 9వ మైలు వద్ద ఆశ్రమంలో విజయవాడ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ సౌజన్యంతో, రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సర్వీస్ సెక్రటరీ చిట్టిబాబు ఆధ్వర్యంలో షాప్ కీపర్స్, కాలేజీ విద్యార్థులు ,మహిళలకు ఒకరోజు అవగాహన శిక్షణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఐఎస్ఐ మార్కు, హాల్ మార్క్, బిఐఎస్ కేర్ మొబైల్ యాప్ గురించి శిక్షణలో వివరిం చారు. ఈ కార్యక్రమంలో మారేడుపల్లి హెడ్మాస్టర్ గంగాధరం, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు భూపతి, రవి, ఫ్యాకల్టీలు చందు,బేబీ,పద్మావతి,ట్రైనీస్‌జ్యోతి, సరస్వతి, రమణి ,మల్లీశ్వరి ,పూర్ణ ,శైలజ నిరంజన్ కుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

టిడిపి గెలుపే ప్రతి కార్యకర్త లక్ష్యం కావాలి

జిల్లా మహానాడులో టిడిపి నేతలు పిలుపు - చిత్తూరులో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర- చిత్తూరు: రానున్న ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కృషి చేయాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పులివర్తి నాని అధ్యక్షతన జిల్లా మహానాడు కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ఎన్టీఆర్ శత జయంతి ని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావడంతో దేశ రాజకీయాల్లోనే చైతన్య వచ్చిందని . రాజకీయపరంగా బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. తదుపరి జరిగిన జిల్లా మహానాడు సమావేశంలో జిల్లా పార్టీ పరిశీలకులు బీద రవిచంద్ర ,మాజీ మంత్రి ఎన్ అమర్నాథ్ రెడ్డి, పరసారత్నం, తదితరులు మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ప్రాంతీయ పార్టీలతో ఏకంగా దేశ ప్రధాని ఎంపిక చేసి ప్రపంచ దేశాల్లో తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పారన్నారు, కేవలం 9 నెలలు వివదిలోనే రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఒక సరికొత్త రికార్డు సృష్టించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నేడు రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు ఆయన ఆశయాలకు అనుగుణంగా పార్టీని ప్రస్తుత అధినేత చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో అరాచక అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రం ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల అన్ని రకాలుగా వెనకబడిం దన్నారు. ఈ అరాచ అవినీతి పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైం దన్నారు. ఎన్ని కలు ఎప్పుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు అంకితభావంతో కృషిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి పాటుపడాలన్నారు రానున్న ఎన్నికలు ఎంతో కీలకమని కావున ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలి అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని ఇందుకు ఇప్పటినుంచే పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి అధికార వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను వివరించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే రవి. చిత్తూరు మాజీ మేయర్ హేమలత పలు పార్టీ విభాగాల అధినేతలు. పలువురు నియోజకవర్గ ఇన్చార్జిలు, అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బోయకొండలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను దర్శించుకోవ డానికి అధిక సంఖ్యలో కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి ఆదివారం సెలవు రోజు కావడంతో ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ లందు బారులు తీరారు. భక్తుల సౌఖ్యార్థంగా ఈవో చంద్రమౌళి తీర్థ ప్రసాదాలు త్రాగునీరు అందరికీ అందేలా ఆదేశాలు జారీ చేశారు. భక్తులకి ఇబ్బంది లేకుండా క్యూలైన్ లందు సిబ్బందిని ఆదేశించారు.

శ్రీ బోయకొండ గంగమ్మ అన్నదాన ప్రసాదమునకు విరాళం

విశాలాంధ్ర - చౌడేపల్లి : ఆంధ్ర రాష్ట్రము, చిత్తూరు జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లు తున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము ఉచిత అన్నదాన ప్రసాదమునకు రాజ రెడ్డి, పులివెందుల వారు రూ. 1,00,000/-లు మరియు . ఈశ్వరమ్మ వారు రూ. 20,000/-లు విరాళముగా ఇచ్చియున్నారు. వీరికి కార్య నిర్వహణాధికారి తీర్థ ప్రసాదములు అందజేసి శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.

చిత్తూరులో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: భారత మాజీ ప్రధాని, దివంగత నేత భారత రత్న రాజీవ్ గాంధీ 33వర్ధంతి వేడుకలను చిత్తూరులో ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు టిక్కీ రాయల్ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగాయి . ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెస్సార్ సర్కిల్ దగ్గర గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించి తదుపరి అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో బుల్లెట్ రవి,పిసిసి సభ్యులు ధనంజయ నాయుడు,పిసిసి సభ్యులు పరదేశి,డీసీసీ ఉపాధ్యక్షుడు మనికృష్ణ,చిత్తూరు కాంగ్రెస్ నేతలు ఉదయకుమార్,నరేష్ కుమార్,ఇక్బాల్,సురేష్, సబ్బాయ్య ,రెహమాన్,షణముగం,సుబ్రమణ్యం,జహీర్ ,సురేంద్ర,లోకనాధం,ఐజాక్ బాబు, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

21నుండి 23 వరకు కోగిలేరులో సీతారాముల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర- పెద్దపంజాణి : మండలంలోని కోగిలేరు గ్రామంలో మే 21 నుంచి 23 వరకు శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ మరియు గ్రామస్తుల సమక్షంలో జరగనున్నట్లు గౌతమ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోగిలేరు గ్రామస్తులు మరియు ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు రెండవ రోజు జరిగే పుష్ప పల్లకి అంగరంగ వైభవంగా నిర్వహించి ఆరోజున బ్యాండ్ మేళాలు, కోలాటములు, మరిన్ని కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు ప్రతి ఒక్కరు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారిని సందర్శిం చుకోవాలని కోరారు.

ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలం లోని రాయలపేటలో ఆదివారం మాజీ ప్రధాని కీశే రాజీవ్ గాంధి గారి 33 వ వర్ధంతి రాయలపేట గ్రామంలో పెద్దపంజాణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొరసామి ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారు ఈ భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చేరస్తాయిగా ఉంటున్నాయని ఆయన అన్నారు అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి మంగళహార తులతో నివాళు లర్పించారు అనంతరం ప్రజలకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో జనాలు తండోప దండాలుగా వచ్చి రాజీవ్ గాంధీ కి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, టపాకాయలు పేల్చి రాజీవ్ గాంధి గారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , %దీ.జ% సెల్. రెడ్డెప్ప ,ప్రకాష్ ,సత్యమోహన్ ,మని వెంకటేష్ ,భాస్కర ,రవి, మరియు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యాన్ని పట్టుకున్న బైరెడ్డిపల్లి పోలీసులు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని 219 జాతీయ రహదారిలో ఉన్నటువంటి కైగల్ బ్రిడ్జ్ వద్ద ఆదివారం మధ్యాహ్నం బైరెడ్డిపల్లి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక వైపు నుండి టివిఎస్ ఎక్స్ ఎల్ వాహనంలో గంగారువురం గ్రామానికి చెందిన రెడ్డెప్ప,సుమిత్ర వస్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా 82 టెట్రా ప్యాకెట్స్ బయట పడ్డాయి.వీటి విలువ 4500 రూపా యిలు ఉంటుందని స్థానిక ఎస్. ఐ వెంకట నరసింహులు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

క్వారీ గుంతలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలోని గంగాధర నెల్లూరు ఎస్టీ కాలనీ సమీపంలో క్వారీ గుంతలో శవం తేలుతుందని ఆదివారం ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వ డంతో అక్కడికి చేరుకున్న పోలీసులు పోస్టార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు తర్వాత పోలీస్ దర్యాప్తులో రెండు రోజుల క్రితం గ్రీమ్స్ పేట పేట చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి క్వారీ వద్ద మద్యం సేవించి ఈతకు వెళ్లి ప్రమాదవస్తు మృతి చెందినట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు

సంక్షేమ వారధులు వాలంటీర్లు..."వాలంటీర్లకు వందనం"



విశాలాంధ్ర - సదుం: మండలం,చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధి లో సంక్షేమ వారధులు వాలంటీర్లు..."వాలంటీర్లకు వందనం" కార్యక్రమం వాలంటీర్ లకు వందనం కార్యక్రమం లో భాగంగా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సేవా వజ్ర -5 సేవా రత్న-35,సేవా మిత్ర-1404 లు మొత్తం 1,444 మంది వాలంటీర్ లకు నగదు పురస్కారంరాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన సొంత నిధులతో వాలంటీర్లు కు బట్టలు పంపిణీ చేశారు..రాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి కామెంట్స్.. చాలా సంతోషంగా ఉందివాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 8408 మందికి రూ.8.6 కోట్ల తో, పుంగనూరు నియోజకవర్గంలో 1444 మందికి రూ.1.98 కోట్లతో నగదు పురస్కారం..రాష్ట్ర ముఖ్యమంత్రి వాలంటీర్ల వ్యవస్థ కు సముచిత స్థానం కల్పిం చారు. సంక్షేమ పథకమైనా ఫించన్ పంపిణీ లో వాన వచ్చినా వరద వచ్చినా ,పండుగ వచ్చినా వాలంటీర్లు ఫించన్ అందజేత గ్రామ/ వార్డు సచివాలయం వ్యవస్థ ద్వారా సిబ్బంది నియామకం,మరియు వాలంటీర్ల తో కలిపి 4 లక్షల మందికి ఉద్యోగాల కల్పన..వాలంటీర్లవ్యవస్థ,సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వ రాజ్యం సాధన.. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టిన వే.ఈ వ్యవస్థ దేశానికే ఆదర్శం.అన్ని రాష్ట్రాలు ఈ వ్యవస్థ లనుగొప్పగాకొనియాడుతున్నాయి ఎదరికమే కొలబద్ద గా పథకాల అమలు పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ,సంక్షేమ పథకాలు అన్ని ఈ వ్యవస్థ ద్వారానేపారదర్శకంగా అమలు..ప్రతి 50 ఇండ్లకు ఒక వాలంటీర్ ను నియ మించి, కుల, మత, ప్రాం తాలకతీతంగా సంక్షేమ ఫలాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుంది.గ్రామ సచివాలయాలు, ఆర్ బి కె లు,వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ ల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నాం.జడ్పీ ఛైర్మన్ పి.గోవిందప్ప శ్రీనివాసులు కామెంట్స్.. సంక్షేమ పథకాల అమలు లో వాలంటీర్ల వ్యవస్థ ప్రధానమైనది.అన్ని వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఈ వ్యవస్థ అర్హులకు చేరవేస్తోంది. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప కామెంట్స్.. జగనన్న ప్రవేశపెట్టిన కార్యక్రమాలలో జగనన్న సారథులు వాలంటీర్లు వ్యవస్థ .అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయడం.అభివృద్ధి సంక్షేమ పథకాలు వాలంటీర్ వ్యవస్థ ద్వారా మరింత పటిష్టంగా అమలు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు కామెంట్స్...పాదయాత్ర లో ప్రజల సమస్యలు విన్న ముఖ్యమంత్రి వారి మది లో నుండి వచ్చిన వ్యవస్థ యే వాలంటీర్ల వ్యవస్థ..సంక్షేమ పథకాలు లబ్ది దారుల ఇంటికే చేరుస్తున్నారు.వాలంటీర్లు కు వందనం కార్యక్రమంలో భాగంగా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని 1,444 లకు రూ.1,48,90,000 నగదు పురస్కారం అంద జేత.తంబళ్లపల్లి ఎం ఎల్ ఎ పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి కామెంట్స్..జగనన్న సైన్యం గా వాలంటీర్లు పని చేస్తున్నారని,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పారదర్శకంగా ప్రజలకు అందిస్తున్నారు.అర్హులకు సంక్షేమ కార్యక్రమాలు అందించడం లో వాలంటీర్లు ప్రధాన పాత్ర కలదు. టిటిడి పాలక మండలి సభ్యులు కామెంట్స్..50 ఇండ్ల లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద జేసేందుకు ఏర్పాటు అయిన ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేస్తున్నది.ఈ వ్యవస్థ ను ప్రవేశపెట్టిన సమయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గా పనిచేసే వారనన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సేవా వజ్ర క్రింద సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటురూ.30 వేలు, సేవారత్న క్రింద సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటు రూ.20 వేలు చొప్పున, సేవామిత్ర క్రింద సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటు రూ.10 వేలు చొప్పున వాలంటీర్ లకు నగదు పురస్కారంతో పాటు బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం,రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీ ధర్,పలమనేరు- కుప్పం- మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్,పుంగ నూరు,కుప్పం మునిసిపల్ చైర్మన్లు అలీంభాషా,డా. సుధీర్,జడ్పీ సీ ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, పిఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డ్వామా పిడి గంగా భవానీ,డి పి ఓ లక్ష్మీ,పి ఆర్ ఈఈ చంద్ర శేఖర్,డి పి ఆర్ సి జిల్లా కోఆర్డినేటర్ షణ్ముఖరామ్, పుంగనూరు కమిషనర్ నరసింహ ప్రసాద్, పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని మండలాల ఎంపిపి లు, జడ్పీటీసీ లు,ఎం పి డి ఓ లు, నాయకులు పెద్దిరెడ్డి,జింకా చలపతి, ప్రకాష్ రెడ్డి, మంజునాథ్, కృష్ణమూర్తి,రెడ్డప్ప రెడ్డి,పెద్ద ఎత్తున వాలంటీర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు నోటికి తాళం వేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు: అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని మాజీ సీఎం చంద్రబాబు నోటికి ప్రజలు తాళం వేసే రోజు దగ్గర పడిందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. పేదలకు ఇల్లు కట్టి ఇవ్వడం ఓర్చుకోలేని చంద్రబాబు నాయుడు తన దుష్ట నైజాన్ని బయట పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. సెంటు స్థలం సమాధికి కూడా సరిపోదని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం చిత్తూరు గాంధీ కూడలిలో వైయస్సార్ పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించాయి. మానవహారంగా ఏర్పడి చంద్రబాబు వ్యాఖ్యలను మూకుమ్మడిగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో సీఎం జగన్ 31 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక్క సెంటు భూమి కూడా ప్రజలకు ఇవ్వని చరిత్ర ఆయనది అన్నారు. సీఎం జగన్ చొరవ వల్ల ఇప్పటికే 20 లక్షలు ఇళ్ల పూర్తి అయ్యే దశలో ఉన్నాయని వివరించారు. రెండో దశలో ఇల్లు లేని పేదలకు 90 రోజుల్లో పట్టా ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేపట్టిన ఘనత సీఎం జగన్ ది అన్నారు. ప్రజల పట్ల అభిమానం ఉంటే చంద్రబాబు ఇలాంటి మాటలు మాట్లాడేవాడు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు గృహప్రవేశాలు చేస్తుంటే ఓర్చుకోలేని దద్దమ్మ చంద్రబాబు అని అవహేళన చేశారు. వృద్ధాప్యం వల్ల చంద్రబాబు ఏం చెబుతారో తెలుసుకునే పరిస్థితి లేదన్నారు. ఇలాగే మాట్లాడితే ప్రజలు చంద్రబాబు నోటికి తాళాలు వేసే పరిస్థితి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఆముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, చూడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం కార్వేటినగరం వృద్ధాశ్రమ నందు వృద్ధులకు మండల పార్టీ అధ్యక్షులు కే దినకర్ ప్రసాద ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ సుబ్బరాయులు,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మారుసాని గోవర్ధన్ రెడ్డి, తారాసింగ్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ అవసరం

విశాలాంధ్ర - కార్వేటినగరం : గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ ఆదివారం ముఖ్యఅతిథిగా కట్ల సుబ్రహ్మణ్యం విశ్రాంతి డ్రాయింగ్ మాస్టర్ విద్యార్థులకు బొమ్మలు గీయడంలో మెలకువలు నేర్పించారు. పెన్సిల్తో బొమ్మ వేసి దానికి కలర్స్ వేస్తే బొమ్మలు అందంగా ఉంటుందని ప్రతి బొమ్మకు పొడవు వెడల్పు ఎత్తు ను ప్రమాణంగా తీసుకుని బొమ్మలు వేసిన చక్కగా బొమ్మ ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం జాతీయ పక్షి నెమలివేసి విద్యార్థులుఅందరికీ నేర్పించారు.చేతినైపుణ్యం బహిర్గత అవుతుందని హితవు పలికారు. ఈకార్యక్ర మంలో గ్రంథాలయఅధికారిశంకరబాబు,,రాఘవేంద్రరాజు,శేషాద్రి,యుగంధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు : ఎంఎల్సీ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని ఉన్సిగానిపల్లి ఆనిగానూరు గూళ్లపల్లి జోగిండ్లు తదితర గ్రామాల్లో ఆదివారం చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ ఎమ్మెల్సీ కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరుపై ఇంటింటికి తిరుగుతూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్య ప్రజల ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరుపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎంఎల్సీ భరత్ అన్నారు ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలు అమ్మ ఒడి , పింఛన్లు, రైతు భరోసా, వైఎస్ఆర్ చేయూత, వైయస్సార్ ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన, నిరుపేదలకు పక్కా గృహాలు తదితర వాటిపై ప్రజలకు వివరించారు గ్రామాల లో కొంతమంది ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు అందించారని వాటిని పరిశీలించి సంబంధించి అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు ప్రజాప్రతినిధులు సంభందిత అధికారులతో కలిసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి జెడ్పీటీసీ నితిన్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి నాగిరెడ్డి కేశవరెడ్డి అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక గ్రంథాలయంను ఆకస్మితంగా తనిఖీచేసిన జిల్లా అధికారి విద్యార్థుల కోసం చేపట్టిన వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా జరుగుతూ ఉన్నదని జిల్లా గ్రం థాలయ సంస్థ కార్యదర్శి లావణ్యఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నైనారు మధుబాలగారి ఆదేశాల మేరకు వేసవి శిక్షణ శిబిరాలలో భాగంగావిద్యార్థులు ఉపయోగ పడేటువంటి వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వాటిలో భాగంగాస్పోకెన్ ఇంగ్లీష్ ,కమ్యూనికేషన్ స్కిల్స్, డ్రాయింగ్ క్రాఫ్ట్ ,యోగ మెడిటేషన్ , చెస్ మరియు క్యారం బోర్డ్ మొదలైన వినోదాన్ని విజ్ఞానాన్ని అందించే దిశగా గ్రంథాలయ సంస్థలు ఈ వేసవి శిక్షణ శిబిరం పనిచేస్తు న్నాయని తెలిపారు.పలమనేరులోని విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాన్ని మరియు వేసవి శిక్షణ శిబిరం పూర్తిగా ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు యోగ గురువు నందకుమార్,జన విజ్ఞాన వేదిక గిరిధర్ మూర్తి, పాఠకులు గ్రంథాల అధికారి హేమకుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - పలమనేరు : చిత్తూరు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నందమూరి తారక రామారావు గారి శత జయంతి ఉత్సవాలు మరియు మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు,పలమనేరు పట్టణానికి చెందినఖాజాపీర్ హాజరై మాట్లాడుతూ... మాజీరాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.

మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత సేవలు

20 మంది కుప్పం వైద్యులులచే సేవలు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండలంలోని కడపనత్త ,బైరెడ్డిపల్లి పంచాయతీల్లో మహతి ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు సహకారంతో కుప్పం పి ఇ ఎస్ ఆసుపత్రి వైద్యులు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు చికిత్స లు నిర్వహించారు. కడపనత్త గ్రామంలోని ప్రభుత్వ పాఠ శాల ఆవరణంలో జనరల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో 202 మంది పాల్గొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు 31 మంది ఎంపిక కావడం జరిగింది. కంటి లోపం గల వారు 11 మంది, నరాలు సంబంధిత వారుఇద్దరు,ఎముకలు సమస్య గల వారు ఇద్దరు .వీరికి డాక్టర్ వినూష,అనిల్ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి,రోజు అలవాటు కార్యక్రమలపై దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా బైరెడ్డిపల్లి చెక్ పోస్ట్ ఆవరణంలో ఉన్నటువంటి బాలురు పాఠ శాలలో కంటి చికిత్సలు నిర్వహించారు. ఇందులో కంటి లోపం గల వ్యక్తులు 98 మంది పాల్గొన్నారు.ఆపరేషన్ కొరకు 50 మంది ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించకుండా వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో సతమత పడుతున్నారు.చిన్న సమస్యను పెద్ద సమస్యగా చేసుకొని, రోజు అలవాటుగా మందులు వాడుతున్నారు. క్రమముగా మందులు వాడటం తగ్గించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ కాలేజీ ఆర్డినేటర్ లు శ్రీనివాసులు, రవి, చిన్నప్పయ్య,కుప్పం వైద్యులు 20 మంది,పి అర్ ఓలు వెంకటేష్, చంద్ర,సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా తీర్థం పుచ్చుకున్న తెదేపా సీనియర్ నేత సి.ఆర్. వరధరాజులు

విశాలాంధ్ర - కుప్పం: ఎం.ఎల్.సి కె.ఆర్.జె. భరత్ ఆధ్వర్యం లో కుప్పం పురపాలక సంఘం పరిధి లోని 13 వ వార్డు కు చెందిన తెదేపా సీనియర్ నేత సి.ఆర్. వరధరాజులు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. పుంగనూరు లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ కండువా కప్పి వైకాపా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కుప్పం పురపాలక సంఘం చెర్మెన్ డా. డి. సుధీర్, ఒకటవ వైస్ చెర్మెన్ బి. మునస్వామి, వెండుగంపల్లి సర్పంచ్ ధర్మా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సి.ఆర్. వరధరాజులు ను మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, ఎం.ఎల్.సి కె.ఆర్.జె. భరత్ సూచన మేరకు వరదరాజులును కుప్పం పురపాలక సంఘం ప్రత్యేక సలహాదారు గా నియమించినట్లు పురపాలక సంఘం చెర్మెన్ డా. సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా సి.ఆర్. వరధరాజులు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం గా నిర్వహిస్తున్న సుపరిపాలన చూసి , పేద ప్రజలకోసం తీసుకొచ్చిన సంక్షేమ పథాలను చూసి వైకాపా లో చేరినట్లు తెలిపారు.

మట్టిలోడు వ్యక్తి పైన పడి మృతి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం : మండలంలోని నల్లగాంపల్లి పంచాయతీ మదుపోలూరు గ్రామానికి చెందిన ఆర్ చిన్నయ్య ట్రాక్టర్ మట్టిలోడ్ డ్రైవింగ్ చేస్తుండగా మట్టి లోడ్ ప్రక్కకు ఒరిగింది. దీంతో ట్రాక్టర్ అప్ సైడ్ అవడంతో మట్టి అతనిపై పూడుకొని పోయి ఊపిరి ఆడక వ్యక్తి అక్కడికక్కడే మరణించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది.బంగారుపాళ్యం మండలం నల్లగాంపల్లి పంచాయతీ,మదుపోలూరు గ్రామంలో అంకాల పరమేశ్వరి గుడి కి వెళ్లే దారిలో మట్టిలోడుతో ట్రాక్టర్ నడుపుతున్న ఆర్. చిన్నయ్య (68) ఉన్న పలంగా ట్రాక్టర్ మొరాయించడంతో భయాందోళన చెంది క్రిందకు దూకాడు. దీంతో ట్రాక్టర్ ట్రాలీ నుండి మట్టి ఒక్కసారిగా అతనిపైన కూలిపోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శాస్త్రోక్తంగా చక్రస్నానం

వేడుకగా స్నపనతిరుమంజనం, పల్లకి సేవ - ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆదివారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 4.30 నుంచి 6 గంటల వరకు పల్లకి ఉత్సవం నిర్వహించారు. అనంతరం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణు గోపాలుడు అనివారి కారణం వల్ల ఆలయ నాలుగు మాడ విధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చాడు. అంతకు ముందు ఆలయంలో మూలవిరాటు వేకువ జామున 3.30 గంటల నుంచి 3.45 వరకు సుప్రభాతసేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం చూర్ణాభిషేకం చేపట్టారు. ఉదయం 6.30 గంటల నుంచి 7.30 గంటల మధ్య చక్రతాళ్వార్, రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని ఆలయ ఆవరణంలోని ఊంజల్ మండపం వద్దకు వేంచేపు చేశారు. ఉత్సవర్లతో పాటు చక్రతాళ్వారు తిరుమంజనం వేడుకగా జరిగింది. అదే విధంగా 7.30 గంటల 7.45 గంటలకు వరకు చక్రతాళ్వార్కు వేద మంత్రోచ్చారణం నడుమ స్కంధపుష్కరిణి నీళ్లు లేక ఎండి పోవడంతో) ఆలయ ఆవరణంలో వెండి జలపాత్రలో అవభృత స్నానం చేయించారు. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై చక్రస్నానాన్ని సందర్శించి పునీతులయ్యారు. సాయంత్రం ఉభయ నాంచారులతో వేణుగోపాలుడు తిరుచ్చి వాహనంపై ఆశీనులై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7.30 గంటలకు ధ్వజావరోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కంకణబట్టు గోపాలచారికి టీటీడీవారు అందించిన పట్టు వస్త్రాలను టీటీడీ అధికారులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో మోహన్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, వేదపండితులు కంకణభట్టు గోపాలచార్యులు,దశరథి , కిరణ్ భట్టాచార్యులు, సుందరవరదాచార్యులు పలువురు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ ఏడాది ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణలు, పుష్పలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.-నేడు పుష్పయాగ మహోత్సవం ఆలయంలో సోమవారం పుష్పయోగ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ 'అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి 9.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు, 9.30 గంటల నుంచి 10:30 గంటల మధ్య ఉభయనాంచారులతో స్వామివారికి స్నపన తిరుమంజనం ఉంటుందన్నారు. 1.30 గంటల నుంచి 9.30 గంటల మధ్య పుష్పయాగ మహోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 4.45 నుంచి రాత్రి 7 గంటల మధ్య స్వామివారి తిరువీధి ఉత్సవం జరుగుతుందని తెలిపారు. భక్తులు పుష్పయోగ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని కోరారు. ఆలయ ఆవరణంలో చక్రస్నానం చేపడుతున్న వేదపండితులు ఉభయ నాంచారులు, స్వామివారితోపాటు చక్రతాళ్వార్కుతిరుమంజనం నిర్వహిస్తున్న వేదపండితులు పల్లకివాహనంపై విహరిస్తున్న వేణుగోపాలుడుధ్వజాఆవరోహణం నిర్వహిస్తున్న వేదపండితులు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు : శీలం

విశాలాంధ్ర - గూడూరు : విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని బలిజ అభ్యుదయ సేవ సంఘం సభ్యులు శీలం కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని మిని బైపాస్ లో ఉన్న ప్రైవేటు ఫంక్షన్ హాల్లో బలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించేందుకు కష్టపడి చదువుకోవాలని సూచిం చారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బలిజ విద్యార్థులకు సంఘ సభ్యులు నగదు ప్రోత్సాహకాలు అందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ మనిషి ఎదుగుదలకు విద్య ఎంతో ముఖ్యమన్నారు. మన నుండి అపహరించలేని విలువైనది, అమూల్యమైనది విద్య ఒక్కటేనన్నారు. విద్యతో అనేక మంది ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. విద్యార్థు లను ప్రోత్సహిస్తూ బలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం నగదు ప్రోత్సా హకాలు అందిస్తుందన్నారు. సంఘ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషిచే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎలక్ట్రికల్ డీఈ అనిల్ కుమార్, మదనమేటి రమణయ్య, చదలవాడ హరిబాబు, మల్లికార్జున్, సారంగం శ్రీనివాసులు, సనిశెట్టి వెంకటేశ్వర్లు, చక్రధర్, మునిశేఖర్, మల్లికా ర్జున, నాగేశ్వరరావు, రామకృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలిసెట్‌లో శివానికి రాష్ట్ర స్థాయి 45 ర్యాంకులు

విశాలాంధ్ర - గూడూరు : పాలిసెట్ పరీక్ష ఫలితాలలో గూడూరు శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 45 మంది ర్యాంకులు సాధించారని ఆ స్టడీ సర్కిల్ కరస్పాండెంట్ మరుపూరు శివకుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం గూడూరులోని శివాని స్టడీ సర్కిల్ లో ర్యాంకులు సాధించిన విద్యా ర్థులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా విశ్రాంత డీఈ మునిరాజా మాట్లాడుతూ పాలిసెట్ ఎగ్జామ్ లో మంచి మార్కులు సాధించి నందుకు విద్యార్థులను అభినందిస్తున్నామని అలాగే తర్వాత చదివే కోర్సుకు సంబంధించిన సబ్జెక్టులపై పూర్తి అవగాహన పెంచుకొని ఏ రంగంలో అయితే మనకి ఆసక్తి ఉంటుందో ఆ రంగాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ అధ్యాపకులు రాధయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం: సారంగంసులక్ష్మి

విశాలాంధ్ర - గూడూరు : మహిళలు స్వశక్తితో ఎదగడమే సునీతా సేవా సంస్థ ప్రధాన ధ్యేయమని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి సారంగం సులక్ష్మి అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని సునీతా సేవా సంస్థ కార్యాల యంలో పదో తరగతి విద్యార్థులకు వేసవి ఉచిత కుట్టు శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సులక్ష్మి మాట్లాడుతూ థమ సంస్థ ఆధ్వ ర్యంలో గత 24 ఏళ్లుగా మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు చేతివృత్తులపై శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా బ్యూటీషియన్, ఆభరణాల తయారీ, ప్లాస్టిక్ బుట్టల అల్లకం, పుట్టగొడుగుల తయారీ, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, లెగ్ మ్యాట్‌ల తయారీ, డిజైన్ గాజుల తయారీ, ఫినాయిల్, వాషింగ్ పౌడర్, కొవ్వొత్తుల తయారీ తదితర కోర్సులలో వందల మంది నిరుపేద మహిళలకు శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు దోహదప డుతున్నట్లు తెలిపారు. కుట్టు శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలోపదవతరగతివిద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు.

జీవాగ్రామ్‌లో ఫుట్బాల్ శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - రేణిగుంట : జీవాగ్రామ్ మైదానంలో యువకులకు, పిల్లలకు ఫుట్బాల్ శిక్షణ కార్యక్రమంను చివాగ్రం ఫుట్బాల్ అసోసియేషన్ వారు ప్రారంభిస్తున్నారు. రేణిగుంట మండలం గాజుల మండలం పంచాయతీ జీవగ్రహంలో ఆదివారం సాయంత్రం ఎస్. సుధాకర్ రిటైడ్ పి.డి. కె.పి. దివాకర్ పి.సి.సి. చైర్మన్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్. సుధాకర్, కె.పి. దివాకర్ లు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని యువతీ, యువకులు, పిల్లలు ఎవరైనా పాల్గొని ఫుట్బాల్ శిక్షణ పొందచ్చని తద్వారా ఫుట్బాల్ క్రీడను, దేహదారుడ్యాన్ని , మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని తెలిపారు. క్యాంప్ నిర్వాహకులు కె. యేసురత్నం, పి. పాల్ భరత్ భూషణ్, ఏ. జగదీష్, నవీన్, స్వామిదాసు, సన్నీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణం మనిషికి దేవుడిచ్చిన వరం

- బిజెపి నాయకులు కోలా ఆనంద్

విభిన్న ప్రతిభావంతులకు 137వ నెల హెల్పింగ్ హాండ్స్ చేయూత

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సేవా గుణం మనిషికి దేవుడిచ్చిన వరమని బిజెపి నాయకులు కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని హెల్పింగ్ హాండ్ సంస్థ నిరుపేద ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర వస్తువుల పంపిణీలో భాగంగా ఆదివారం 137 వ నెల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ విచ్చేసి ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ సేవా గుణం అనేది దేవుడు ఇచ్చిన వరం అన్నారు. మునీర్ భాష తనకున్న సంపాదనలోనే పేదలకు సాయం అందిస్తూ సేవ చేయడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ సంస్థ అభివృద్ధి చెందాలని 137 నెలలుగా సేవలు అందిస్తున్న మునీర్ భాషకి వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష, సభ్యులు గరికపాటి రమేష్ బాబు, పుణ్యం ఢిల్లీ కుమార్, దివ్యాంగుల ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఉంగరాల మునయ్య, గంగపుత్ర గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు అన్నారు. రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం పీవీరోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశాభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. నేడు భారత్ సాంకేతికరంగంలో బాగా అభివృద్ధి చెందిందంటే ఇందులో రాజీవ్ గాంధీ పాత్ర మరువలేనిదన్నారు. రాజీవ్ గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే జానీ భాషా, టి. శివకుమార్, ఎం. వెంకటముని, ఎస్. శివయ్య, ఎస్. నాగూరయ్య, సురేష్, ప్రకాష్, వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంత నిర్లక్ష్యమా..!

అంతర్గత గ్యాస్ పైప్ లైన్‌తో పొంచి ఉన్న ప్రమాదం..
పూడ్చని గుంతలు - తొలగించని మట్టి గుట్టలు
అధికారులపై ప్రజల అసహనం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో అంతర్గత గ్యాస్ పైప్‌లైన్‌కోసం రోడ్లు ధ్వంసం చేస్తున్నారు. పాతికేళ్లయినా చెక్కు చెదరని రోడ్లు అంతర్గత గ్యాస్ పైప్ లైన్ కోసం ధ్వంసం చేసేస్తున్నారు. రెండు నెలల క్రితం యంత్రాలతో పైపులు వేయడంతో మంచినీటి పైప్ లైన్లు ధ్వంసమయ్యాయి. మంచినీరు, మురుగు నీరు కలిసి సరఫరా కావడంతో పట్టణ ప్రజలు డయేరియా, విషజ్వరాల బారిన పడ్డారు. సీపీఐ, ఇన్సాఫ్ సమితి సభ్యులు పురపాలక శాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కమిషనర్ కు సమస్య వివరించారు. దీంతో తాత్కాలికంగా పైప్ లైన్ పనులు నిలిపివేశారు. అయితే పది రోజుల వ్యవధిలో మళ్లీ పనులు ప్రారంభించారు. పట్టణంలోని పెద్ద మశీదు వీధి, శివాలయం వీధి, దర్గా వీధి, సత్రపువీధి, సనత్‌నగర్ ప్రాంతాలలో అంతర్గత గ్యాస్ పైప్ లైన్ పనులు ప్రారంభించారు. పలు చోట్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కొన్ని చోట్ల గుంతలు తవ్వి పూడ్చకుండా వదిలేశారు. పెద్ద మశీదువీధిలోని కంచుకోట ప్రాంతంలో పనులు పూర్తయినా మట్టి గుట్టలు మాత్రం తొలగించలేదు. ఆయా ప్రాంతాలలో పలుచోట్ల రాత్రి వీధి దీపాలు కూడా వెలుగుకు నోచుకోక పోవడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించే క్రమంలో గుంతలలో పడి గాయాలపాలవుతున్నారు. ఆదివారం సనత్‌నగర్‌లో గ్యాస్ లైన్ కోసం తవ్విన గుంతలో కారు దిగబడిపోయింది. పది మంది గంటపాటు కసరత్తు చేస్తే కారు గుంతలో నుండి బయట పడింది. సత్రపువీధిలో రోడ్డు పక్కనేగుంతతవ్వివదిలేశారు. సైకిల్ తొక్కుతూ చిన్నారి గుంతలో పడిపో యాడు. అదృష్టవ శాత్తు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఇటువంటి సంఘట నలు నిత్యం చోటుచేసు కుంటున్నా మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆ వైపులా వృద్ధులు వెళుతూ గుంతల్లో పడితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది. ఎటువంటి పెను ప్రమాదాలు సంభవిం చకముందే మున్సిపల్ అధికారులు స్పందించాల్సిఉంది. గుంతలు పూడ్చించి, మట్టి గుట్టలు తొలగించాల్సి ఉంది. లేనిపక్షంలో చోటుచేసుకునే ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయా ప్రాంతాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

సమస్య వెంటనే పరిష్కరించాలి : గూడూరు పట్టణంలో అంతర్గత గ్యాస్ పైప్‌లైన్ కోసం తవ్విన గుంతలను వెంటనే పూడ్చాలని, ధ్వంసమైన రోడ్ల స్థానంలో ప్యాచ్ వర్క్ కాకుండా నూతన సీసీ రోడ్లు నిర్మించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్ కోరారు. లేనిపక్షంలో ఆయా ప్రాంతాల ప్రజ లతోకలిసిమున్సిపల్‌కార్యాలయాన్నిముట్టడిస్తామనిహెచ్చరించారు.

చంద్రబాబు విమర్శలు అర్థరహితం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జగన్ సర్కారు పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను స్మశానంతో పోల్చుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శలు చేయడం అర్థరహితమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎస్ఆర్ కూడలిలో ఆదివారం వైసీపీ శ్రేణులతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదనరెడ్డి మాట్లాడుతూ... జగన్ సర్కారు పేదవారికి ఇచ్చిన ఇంటి స్థలం దేవాలయంతో సమానమ న్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగన్ 30లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చారన్నారు. అయితే చంద్రబాబు పేదవారి మనోభా వాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం మంచిది కాదన్నారు. ఆయన తన మాటలను వెంటనే ఉపసంహరించుకుని పేదలకు క్షమాపణ చెప్పాలని బియ్యపు మధు డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు, పసల సుమతి, మున్నా, జయ శ్యామ్, గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, ఉన్నం వాసునాయుడు, కోవిచంద్రయ్యనాయుడు, జడ్పీటీసీ తిరుమలయ్య, వయ్యాల కృష్ణారెడ్డి, వర్ల తాంగాల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, నాని, సిరాజ్, గోరా, నజీర్, చింతామణి పాండు, ఫజల్, చిట్టివేలు జయగోపాల్, పఠాన్ ఫరీద్, తిరుకాల మల్లిఖార్జున్ గౌడ్, కంఠా ఉదయ్ కుమార్, నంద, లక్ష్మీపతి, శ్రీవారి సురేష్, మధు రెడ్డి, కోళ్లూరు హరినా యుడు, మురళియాదవ్, లక్కమనేని కృష్ణ, వల్లం గోపి, పులి రామచంద్ర, సాగిరాబీ, జయ, రుష్యేం ద్రమణి, ధనలక్ష్మి, భారతి, అస్లామ్, అబ్బు, అంజూరు వెంకటేష్ బాబు, పసల కృష్ణయ్య, గాది పాకుల కిరణ్, చింతా రాజేంద్ర, జిలానీ, యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడకు సిద్ధంకండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - వెంకటగిరి : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతార రాధా కృష్ణ పిలుపు వెంకటగిరి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పైన ఈరోజు ఉదయం 11 గంటలకి నియోజకవర్గ సమావేశం వరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతార రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు 2018 నుండి పెండింగ్లో ఉన్న క్లైయిమ్స్ రిలీజ్ చేయాలని ఇసుక పాత పద్ధతులను అమలు చేయాలని స్టీలు సిమెంటు నిత్యవసర సరుకులు ధరలు తగ్గించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది భవన నిర్మాణాలు ఇసుక లేక పోవడంతో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరువై కుటుంబాల కలవలేని స్థితిలో పిల్లలను చదివించుకోలేక పట్టణాల్లో ఇంటి అద్దులు కట్టుకోలేని స్థితిలో దుర్భర జీవితం అనుభవిస్తున్నారు వైఎస్సార్ ప్రభుత్వం నవరత్నాలు భాగంగా జీవో నెంబర్ 17 పెట్టి కోట్లాది రూపాయల దారి మళ్ళి ఇచ్చి వైయస్సార్ పథకాలకు సంక్షేమ బోర్డు నిధులు మళ్లించడం జరిగింది సంక్షేమ బోర్డు కు జమ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా భవన నిర్మాణ కార్మికులకు అందజేయాలని ప్రభుత్వాన్ని వెచ్చరిస్తున్నాం మీరు అలా చేయని పక్షాన జూన్ నెలలో భవన నిర్మాణ కార్మికులు అందర్నీ సమీకరించి చలో విజయవాడ కార్యక్రమాన్ని చేస్తున్నామని వెచ్చరిస్తున్నాం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు సక్రమమైన పద్ధతులు అమలు చేయాలని ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో ఒక సంక్షేమ పథకాలు అమలు చేయాలని పట్టణ ప్రాంతాల్లో ఇంటి స్థలాలు ఇవ్వాలని తెలిపారు.

సర్వం కోల్పోయిన బాధితులకి అండగా జనసేన

విశాలాంధ్ర- ఎర్రావారిపాలెం: చంద్రగిరి నియోజకవర్గం ఎర్రావారి పాలెం మండలం చింతగుంట గ్రామం చిన్నబైలు వచ్చావారి పాలెం ఎస్టి కాలనీలో ఇల్లు కాలిపోయిన బాధితులకు అండగా మన జనసేన పార్టీ ఎన్నారై నాయకులు శ్రీ కంచన శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎర్రవారిపాలెం మండల అధ్యక్షులు ముళ్లపాటి మురళి జిల్లా కార్యదర్శి కలప రవి,చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు దూది జస్వంత్ మండల జనరల్ సెక్రెటరీ బొడ్డు జయశంకర్, బొడ్డు పవన్ సమక్షంలో బాధితులకు సహాయంగా ఒక్కొక్కరికి 2000 చొప్పున మరియుబియ్యం బస్తాలు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా కంచన శ్రీకాంత్ మాట్లాడుతూ ఎక్కడ సమస్య వుంటే అక్కడ జనసేన పార్టీ ఉంటుందని, అధికారంలో వున్నా లేకున్నా ఎప్పుడూ ప్రజల పక్షాన వుండే పార్టీ జనసేన పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కౌన్సిలర్లతో సమావేశమైన నేదురుమల్లి

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి మున్సిపాలిటీ కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నా..ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి మునిసిపాలిటీని అందరం కలిసి అభివృద్ధి చేస్తామని ప్రజలందరూ వెంకటగిరిని వెరీ గుడ్ అనాలని, చెప్పినారు.అనంతరం వెంకటగిరి పట్టణంలోని " పాత మున్సిపా లిటీ ప్రాంగణంలో - రీసైకిలింగ్ వెస్ట్ థింగ్స్ కలెక్షన్స్ సెంటర్" ప్రారంభోత్సవ కార్యక్రమాని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కమిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్,తిరువతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ,ఎస్వీబీసీ చైర్మన్ సాయి కృష్ణ యాచంద్ర.

ఎన్టీఆర్ శత జయంతి వేడుకలో డాక్టర్ మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి : హైదరాబాద్‌లో జరిగిన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల వేదికపై 'శక పురుషుడు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చిత్రంలో సినీ రాజకీయ ప్రముఖులు..., బాలకృష్ణ, కునంనేని సాంబశివరావు, ఆదిశేషగిరిరావు, కాసాని జ్ఞానేశ్వర్, వెంకటేష్, సీతారాం ఏచూరి, జయప్రద,జయసుధ, రామ్ చరణ్, పురందేశ్వరి,డి.రాజా, డాక్టర్ మస్తాన్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారుమహా నాయకుడు ఎన్టీ రామారావు భారతరత్న సాధించి తీరుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడ మంటే గౌరవించుకున్నట్లేనని అభిప్రాయ పడ్డారు.ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగాలి హైదరాబాదులోని కైత్లాపూర్మైదానంలో శనివారం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కు భారతరత్న వచ్చేవరకు పోరాడుతూనే ఉంటామన్నారు.ఎన్టీ రామారావు ఒక వ్యక్తి కాదు.. ఒక శక్తి.. తెలుగుజాతి ఉన్నంతవరకు అందరి గుండెల్లో శాశ్వతంగా ఉంటారుతెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు. .ప్రపంచవ్యాప్తంగా 100 ప్రదేశాల్లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయంటే అది ఆయనకే దక్కిన అరుదైన గౌరవం.జన్మతః ఎన్టీఆర్ సాధారణ వ్యక్తి, ఆయన జీవితం నాలుగు అధ్యాయాలుగా విభజించి చూసుకుంటేఒక పల్లెటూరులో సాధారణ రైతు కుటుంబంలో పుట్టారు... ఎన్నో కష్టాలు పడి చదువుకున్నారు.సబ్ రిజిస్టర్ ఉద్యోగం వస్తే.. లంచాలు తీసుకోవడం నచ్చక రాజీనామా చేసి సినిమా రంగంలోకి వచ్చారు.శ్రీకృష్ణుడిగా,రాముడిగా ఎన్నో పాత్రలకు జీవం పోశారు.

11 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర - చంద్రగిరి: భాకరాపేట రేంజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుఝామున నాగపట్ల సెక్షన్ నాగపట్ల ఈస్ట్ బీట్ శ్రీవారి మెట్టు పరిధిలోని పెద్ద కొండ, రాళ్లగుట్ట ,విల్ల కాలవ ,ఈతగుంట ప్రాంతంలో అటవీ అధికారులు కూంబింగ్ నిర్వహించారు. ఈ కూంబింగ్ లో ఈత కుంట వద్ద అక్రమంగా డంపింగ్ చేయబడిన 3 లక్షల రూపాయలు విలువ చేసే 177 కిలోల బరువు గల 11 ఎర్రచందనం దుంగలను ఫారెస్ట్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కూంబింగ్ ఆపరేషన్‌లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఏం చక్రపాణి ,సి రవి బీట్ ఆఫీసర్ ,నాగపట్ల ఈస్ట్ బీట్ కే.రెడ్డప్పరెడ్డి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,శ్యామల ఈస్ట్ బీట్, డ్రైవర్ రోహిత్, ఈత కుంట బేస్ క్యాంపు ప్రొటెక్షన్ వాచర్ కేసువల్ ,అంజన్ కుమార్ ,అనిల్ కుమార్, మురళి, పవన్ లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు పెద్దపీట

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వెనుకబడిన కులాల వారికి పెద్దపీట వేస్తామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వెనుకబడిన కులాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీ కులాలకు అగ్రస్థానం కల్పించారన్నారు. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషను కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీల రిజర్వేషన్ 22శాతానికే పరిమితం చేశారన్నారు. దీనిని బట్టి వైసీపీ అధినేత జగన్ కు బీసీలపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోందన్నారు. తెలుగుదేశం హయాంలో బీసీ సబ్‌ప్లాన్ అమలు చేసి ఆ కులాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా ఆదరణ పథకం కింద బీసీలకు పనిముట్లు అందించిన ఘనత కూడా టీడీపీదే అన్నారు. అయితే జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బీసీ సబ్ ప్లాన్, ఆదరణ పథకం రద్దు చేసి బీసీలకు ద్రోహం చేశారన్నారు. బీసీలకు ద్రోహం చేసిన జగన్ కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీలు అంటే అందరూ బ్యాక్ వర్డ్ క్లాస్ అంటారని...అయితే తెలుగుదేశం పార్టీ మాత్రం బ్యాక్ బోన్ క్లాస్ గా భావిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి వెనుక బడిన కులాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారని... భవిష్యత్తులో కూడా ఇలాగే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఆధిపత్య కులాల వారు బీసీలను అణచి వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అణచివేత నుంచి విముక్తి కావాలంటే బీసీలు అందరూ ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తన తండ్రి బొజ్జల గోపాలకృ ష్ణారెడ్డి బీసీలకు ఎంతో పెద్దపీట వేశారన్నారు. బీసీలకు ఎన్నో కీలక పదవులు ఇచ్చారన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన తండ్రిలా బీసీలకు మంచి పదవులు ఇస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఎన్నికలకు కేవలం ఏడాది మాత్రమే గడువు ఉన్నందున బీసీలు అందరూ తెలుగు దేశం పార్టీ విజయానికి అంకితభావంతో పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి తాను 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం చేపట్టానని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజలు పడుతున్న సమస్యలు తెలుసుకుంటున్నానని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో తాను శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీసీలు అందరూ తనను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఆత్మీయ సదస్సులో టీడీపీ బీసీ విభాగం నేతలు దశరథాచారి, రెడ్డివారి గురవారెడ్డి, సత్రవాడ ప్రవీణ్, సప్తగిరి ప్రసాద్, మునస్వామి యాదవ్, రేణుకాదేవి, మిన్నల రవి,మునిరాజాయాదవ్, కన్నావరం హరిబాబు, ద్వారైరాజ్ రెడ్డి, ఎంఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి నిదర్శనం శాంతా రాం పవార్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం, ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ శాంతారాం రావు జె పవార్ నీతి, నిజాయితీకి నిదర్శనమని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శాంతారాం పవార్ నాలుగవ వర్ధంతి వేడుకలు ఆదివారం శ్రీకాళహ స్తిలో నిర్వహించారు. ఇందులో భాగంగా శాంతారాం పవార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సం దర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ... నీతి, నిజాయి తీకి మారు పేరుగా ఆలయ, మునిసిపల్ చైర్మన్ పదవులకు వన్నె తెచ్చిన ప్రజా నాయకుడు శాం తారాం అన్నారు. అవినీతి రహిత పాలనను సాగించిన ఆయనను ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకుని సమాజ సేవకు కృషి చేయాలని సూచించారు. అలాగే ది స్కూల్ ఆవరణలో శాంతా రాం రావు జె పవార్ కుమార్తె డాక్టర్ అర్చన జె.పవార్, కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీవీఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ రావు వి.పవార్, ముకుంద రావు జె.పవార్, జనార్దన్ రావు జె పవార్, రాజారాం వి.పవార్, పి. మహేశ్వర రావు, జూలుగంటి గోపి, జీవీ రమణమూర్తి, లక్ష్మయ్య, మహబూబ్ బాషా, కన్నలి విజయకుమార్ రెడ్డి, టైలర్ రాము, సత్యనారాయణ, హెచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారి వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికి మౌనం పాటిస్తూ క్యాండిల్ ర్యాలీ.

విశాలాంధ్ర - తిరుపతి: అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ర్యాలీని ప్రారంభించిన డి ఎం. హెచ్. ఓ డా. శ్రీహరి. డీఎంహెచ్వో కార్యాలయము నుండి మౌనం పాటిస్తూ జరిగిన ర్యాలీ అనంతరం రామకృష్ణ డీలక్స్ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేయడం తో ముగిసింది.డా. శ్రీహరి మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారి వల్ల ప్రాణాలు కోల్పోయిన అనేక మందిని మనం గుర్తించుకోవాల్సిన సమయం అని హెచ్ఐవి పై ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో అవగాహన కలుగుతుందని అన్నారు. హెచ్ఐవి , ఎయిడ్స్ తో చనిపోయిన వారికి వారి యొక్క కుటుంబ సభ్యులకు మేమున్నామని సంఘీభావన తెలవడం దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. 1983 నుండి ప్రతి సంవత్సరం మే మాసంలో మూడవ ఆదివారం ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీగా ఉందని అన్నారు. జిల్లాలో హెచ్ఐవి బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన వైద్య చికిత్సలు అందిస్తూ పర్యవేక్షణ చేస్తున్నామని, జిల్లాలో 10 ప్రాంతాలలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం , స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం , బాధితులకు అండగా నిలవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారిని అరుణ సులోచన దేవి , సి హెచ్ ఓ రత్నాకర్ , స్వచ్ఛంద సంస్థలు, డాక్టర్లు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశాలు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

బిసిల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడే వ్యక్తి మన ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ బిసి ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సమావేశ మందిరంలో నేడు ఆంధ్రప్రదేశ్ బిసి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పాల్గొన్న ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.బిసిల అభివృద్ధికి వారి సంక్షేమం కోసం పాటు పాడే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గారి సారధ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు.బిసిలకు రాజ్యాధికారం కల్పించాలన్నా, చట్ట సభలలో వారి సమస్యలు వినిపించాలన్నా ఆర్.కృష్ణయ్య లాంటి ఉద్యమకారుడి చేతిలో పదవి ఉంటేనే సాధ్యమని పెద్దల సభ అని పిలిచే రాజ్యసభకు ఎంపిక చేసిన ఘనత మా నాయకుడు జగన్మోహనరెడ్డి గారికే చెందిందని అన్నారు.మా నాయకుడి అడుగుజాడల్లో నడుస్తూ ఢిల్లీలో ఆర్.కృష్ణయ్య గారితో కలిసి బిసిల సమస్యలపై అన్ని వేదికలపై పోరాటం చేస్తున్నామని బిసిల హక్కుల సాధనకు కట్టుబడి ఉన్నానని అన్నారు.

కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ పంపిణీ

విశాలాంధ్ర -తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ కల్లిపూడి ఎస్సీ కాలనీకి చెందిన యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతను క్రీడల్లో ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే తాను గ్రామీణ ప్రాంత యువతకు క్రీడా సామాగ్రి అందజేస్తున్నట్లు చెప్పారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలవగుంట భరత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మునిరాజా రెడ్డి, వెంకటయ్య, కల్లిపూడి యువత, పాత్రికేయులు జి.మునిచంద్రతో పాటు భరత్ యువత సభ్యులు బాలాజీరెడ్డి, బాబుల్ రెడ్డి, వినయ్, హేమంత్, నితేష్, రవి, స్వామి, పవన్ తదితరులు పాల్గొన్నారు.